తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, జులై 14, 2025 | సంపుటి-1 సంచిక-214 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily


# ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణం

## సిగాచి యాజమాన్యం పై హత్యా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

- సిగాచి బాధితులలో మృతుల, గాయపడిన వారి సంఖ్యను, వివరాలను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి
- బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలి
- ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా తగిన చర్యలు చేపట్టాలి
- తెలంగాణ పౌర సమాజ నిజనిర్ధారణ బృందం డిమాండ్

2











సిరి ఫోకస్


# సంతకం పెట్టుకో జీతం తీసుకో!

## విద్యుత్ శాఖలో అవినీతి జలగలు!!

- మొన్న ఈఆర్ఓ సెక్షన్..నేడు ఎంఆర్‌టీలో మరో ఉద్యోగి
- తవ్వినకొద్దీ బయటపడుతున్న ఉద్యోగుల భాగోతాలు
- ఉద్యోగానికి రారు.. జీతం వదలరు
- ఇప్పటికే విద్యుత్ శాఖలో ఫైళ్లు మాయం చేసి ఘనులు
- విధులకు పంగనామం పెడుతున్న ఎంఆర్‌టీలో సీనియర్ అసిస్టెంట్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖలో తవ్వినకొద్దీ అవినీతి జలగలు వెలుగులోకి వస్తున్నారు... విద్యుత్ శాఖలో ఉద్యోగుల ఎంత ఉల్లాసంగా...ఉత్సాహంగా విధులకు ఎగనామం పెడుతూ నెల తిరగ్గానే ఎంచక్కా తమ అకౌంట్‌లో జీతం వేసుకుంటున్నారు.. మొన్న ఈఆర్‌టీలో ఓ ఉద్యోగి 8 నెలలుగా విధులకు రాకుండా ప్రతినెలా వేతనం తీసుకుంటున్న విషయాన్ని సిరి వెలుగులోకి తీసుకువచ్చింది..అలాగే నాలుగేళ్ళకు చెందిన ఫైళ్ళను స్క్రాప్ కింద అమ్మేసుకున్న వైనం బయటపడింది... తాజాగా ఎంఆర్‌టీలో డివిజన్‌లో సీనియర్ అసిస్టెంట్ వారానికి ఒకమారు వచ్చి సంతకాలు పెట్టి నెలనెలా జీతం తీసుకుంటున్న భాగోతం వెలుగులోకి వచ్చింది... ఇలా విద్యుత్ శాఖలో ఒక్కొక్క ఉద్యోగి వ్యవహారం వెలుగులోకి వస్తుంటే ఉన్నతాధికారులు మాత్రం చూస్తూ ఉండిపోతున్నారు...ఓవైపు విచారణ చేస్తున్నామని అధికారులు చెబుతుండగా.. మరోవైపు ఒక్కొక్కరి అక్రమ భాగోతాలు బయటపడుతున్నాయి... మున్ముందు మరెంతమంది అక్రమాలు వెలుగు చూస్తాయో వేచిచూడాల్సిందే.

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)




3



## పాశమైలారంలో...

# మరో అగ్ని ప్రమాదం!



- సిగాచీ ఘటన మరువకముందే పునరావృతం
- ఎన్విరో వేస్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీలో అగ్నిప్రమాదం
- అధికారుల నిర్లక్షానికి నిలువుటద్దం
- మామూళ్ళ మత్తులో తనిఖీలు నిల్
- సీఎం ఆదేశించినా స్పందించని అధికారులు

4

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచీ కంపెనీలో జరిగి భారీ పేలుడు ఘటన మరువకముందే తాజాగా మరో కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సంభవించిన ఈ ప్రమాదం అధికారుల నిర్లక్ష్యాన్ని, పారిశ్రామిక వాడల్లో భద్రతా ప్రమాణాల అమలుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.

- పటాన్‌చెరు /అమీన్‌పూర్, (సిరిన్యూస్)

# పట్టు తో సాధించు

## మల్బరీ సాగు ఆదాయం బాగు

- సాంప్రదాయ పంటలకు భిన్నంగా పట్టు సాగు
- యువ రైతులకు ఆదాయ "పట్టు"
- తక్కువ శ్రమ, తక్కువ నీటితో మల్బరీ సాగు
- నెల నెల ఆదాయం చింతలేని వ్యవసాయం
- ఒకసారి మల్బరీ నాటితే 20 ఏళ్ల వరకు ఉపయోగం

5



## రైతులకు సకాలంలో ఎరువులు

- మెదక్ జిల్లాలో పుష్కలంగా నిల్వలు
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

7



# ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణం

- సిగాచి యాజమాన్యం పై హత్యా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- సిగాచి బాధితులలో మృతుల, గాయపడిన వారి సంఖ్యను, వివరాలను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి
- బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలి
- ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా తగిన చర్యలు చేపట్టాలి
- తెలంగాణ పౌర సమాజ నిజనిర్ధారణ బృందం డిమాండ్

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 13 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశ మైలారం సిగాచి కంపనీ పేలుడు బాధితులలో మృతుల, గాయపడిన వారి సంఖ్యను, వివరాలను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలనీ,బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలనీ, కంపనీ యాజమాన్యం పై హత్యా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనీ, ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ పౌర సమాజ నిజనిర్ధారణ బృందం డిమాండ్ చేసింది. జూన్ 30 న సంగారెడ్డి జిల్లా పాశ మైలారం పారిశ్రామిక ప్రాంతంలో సిగాచి ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు జరిగి, పదుల కొద్దీ కార్మికులు, అధికారులు చనిపోవడం పై ఆదివారం తెలంగాణ పౌర సమాజ ప్రతినిధుల బృందం నిజనిర్ధారణ చేసింది. సైంటిస్ట్స్ ఫర్ పీపుల్ సంస్థ వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కలపాల బాబూరావు నేతృత్వంలో పాశ మైలారం పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించిన ఈ బృందం ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాల సభ్యులను కలసి వివరాలను సేకరించింది. ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి , కొన్ని వివరాలను రాబట్టింది. ఆ రోజు కంపనీ ప్రమాదం నుండి బయట పడిన వారిని కూడా కలసి మాట్లాడింది. కంపనీ సెక్యూరిటీ అధికారులను , స్థానిక ప్రజలను, ఆ ప్రాంత పౌర సమాజ ప్రతినిధులను కలసి నిజ నిర్ధారణ చేసింది. ఈ నిజ నిర్ధారణ బృందంలో రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, మానవ హక్కుల వేదిక నాయకులు వసుధా నాగరాజు, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ కన్నెగంటి రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట రెడ్డి, వై. అశోక్ కుమార్ , అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఉస్మాన్, నాయకులు మజీద్ , ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక రాష్ట్ర కన్వీనర్ మీరా సంఘ మిత్ర, నాయకులు అఖిల్ సూర్య , సంగారెడ్డి జిల్లా నాయకులు జనార్ధన్ , కందిలి పత్రిక సంపాదకులు రాజేందర్ ఉన్నారు.





# సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు చేయాలి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**సిద్దిపేట టౌన్,జూలై 13 (సిరి న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ది దారులకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని డిబిఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేసి, మంత్రివర్గ సమావేశంలో చర్చించి దశల వారీగా ఆర్థిక సహాయం అందజేస్తామని ఆశలు కల్పించి విస్మరించడం తగదన్నారు. భూమి లేదని గుర్తించిన కూలీలందరికి పథకాన్ని అమలు చేసి, ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోని డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు శంకర్, జిల్లా కోశాధికారి తిరుపతి పాల్గొన్నారు.

# వైద్యం వికటించి యువకుని మృతి

- ఆపరేషన్ చేయలేదని.. ఆపరేషన్ చేశామని పొంతనలేని సమాధానం చెప్పిన డాక్టర్
- లోహిత్ సాయి హాస్పిటల్ లో జరిగిన ఘటన

**సిద్దిపేట ప్రతినిధి,జూలై 13 (సిరి న్యూస్)** కడుపునొప్పి అని నడుచుకుంటూ ఆస్పత్రికి వెళ్లిన యువకుడు శవంగా తిరిగి వచ్చాడు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే డాక్టర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని బంధువులు ఆరోపించారు. పట్టణంలోని సాజిద్ పురాకు చెందిన ఇర్ఫాన్(28) గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈనెల 11న మసీదులో నమాజ్ ముగించుకొని కడుపునొప్పి ఉందంటూ స్థానిక లోహిత్ సాయి హాస్పిటల్ కి వెళ్లగా పరీక్షలు చేసి అపెండిక్స్ ఆపరేషన్ చేయాలని, ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లి, బిపి హెచ్చు తగ్గులు అవుతుందని వెంటనే హైదరాబాద్లోని కిమ్స్ హాస్పిటల్కు తీసుకువెళ్లాలని డాక్టర్ భాస్కర్ తెలిపాడని, వెంటనే హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. కిమ్స్ వైద్యులు ఇచ్చిన సమాచారం ప్రకారం అసలు మృతునికి ఆపరేషన్ చేయలేదని వారు నిర్ధారించారు. అనుమానం వచ్చిన మృతుని కుటుంబీకులు వైద్యుని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానం చెప్పడంతో కుటుంబీకులు బోరున విలపించారు. వైద్యునిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- 42% బీసీ రిజర్వేషన్లతో బీసీలకు పెరగనున్న రాజకీయ అవకాశాలు

**సిద్దిపేట టౌన్,జూలై 13 (సిరి న్యూస్)** సామాజిక న్యాయం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులకు బీసీలు రుణపడి ఉంటారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నందుకు చిన్నకోడూరు మండల కేంద్రంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం ఐన మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ తో కలిసి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కల్లూరు నరసింహులు,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతగిరి చంద్రశేఖర్, మందపల్లి సంపత్, గుడి కందుల శేఖర్, ఫిషర్మెన్ కమిటీ గుండు వెంకట్, మండల పార్టీ కొరిమిరాజు, మండల నాయకులు జక్కుల నాగరాజు, బర్ల స్వామి, కొలను బాబు, మేకల దేవయ్య, పంజా రాజు, దేవరాయ శేఖర్, చిన్నకోడూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశం, చౌదారం నవీన్, రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.






# సంతకం పెట్టుకో జీతం తీసుకో!

## విద్యుత్ శాఖలో అవినీతి జలగలు!!

- మొన్న ఈఆర్ఓ సెక్షన్..నేడు ఎంఆర్‌టీలో మరో ఉద్యోగి
- తవ్వినకొద్దీ బయటపడుతున్న ఉద్యోగుల భాగోతాలు
- ఉద్యోగానికి రారు.. జీతం వదలరు
- ఇప్పటికే విద్యుత్ శాఖలో ఫైళ్లు మాయం చేసి ఘనులు
- విధులకు పంగనామం పెడుతున్న ఎంఆర్‌టీలో సీనియర్ అసిస్టెంట్

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్) సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖలో అధికారులు ఒకరికి మించి ఒకరు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. విధులకు హాజరై తమకు నిర్ణయించబడిన పనులను నిర్వహించాల్సింది పోయి విద్యుత్ శాఖ పరువు తీసేలా ప్రవర్తిస్తున్నారు. విధులకు రాకుండానే జీతాలు తీసుకునే సంప్రదాయానికి తెరలేపారు. ఈ అవినీతిలో ఒకరి తర్వాత ఒకరు బయటపడుతున్నారు. సర్కారు సొమ్మును అప్పనంగా నెలనెలా పొందుతూ వారి ఉద్యోగ ధర్మానికి ఎగనామం పెడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా ? లేక మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరన్న ధోరణా అనేది అర్థం కావడం లేదు. ఉద్యోగంలో ఉన్నతమైన సేవలందించి ఆదర్శంగా నిలవాల్సిన అధికారులే అక్రమాలకు పాల్పడుతూ కింది స్థాయి ఉద్యోగుల ముందు చులకన అవుతున్నారనే భావన వ్యక్తమవుతోంది.

### విధులకు రాకున్నా నెల మొత్తం జీతం

విద్యుత్ శాఖ కార్యాలయానికి ప్రతిరోజు రారు.. వచ్చిన ఆ ఒక్క రోజే రిజిష్టర్లో సంతకాలు చేయడం, తన పైన ఉన్నతాధికారుల అండదండలతో నెలనెలా వచ్చే జీతాన్ని మంజూరు చేయించుకోవడం పరిపాటిగా మారింది. ఎం ఆర్ టి డివిజన్ సంగారెడ్డి, సంగారెడ్డి సర్కిల్ లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ... ఒక యూనియన్ కు లీడర్ గా ఉండి, విధులకు రాకుండా ప్రతినెల జీతం తీసుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈయనే జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో మార్గదర్శకంగా ఉండి అందరిని అదే బాటలో నడిపిస్తున్నాడేమో అన్న అనుమానం కనబడుతుంది.




### సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉన్నా చిక్కని వైనం

విద్యుత్ శాఖ కార్యాలయ పరిసరాలన్నీ 360 డిగ్రీస్ సర్వాయివ్ లెన్స్ సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ ఉద్యోగస్తుల హాజరు, అక్రమాలు సీసీ కెమెరాల చిక్కడం లేదా? లేక ఉన్నతాధికారులకు కనబడటం లేదా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. విద్యుత్ శాఖ జిల్లా కార్యాలయంలోని ఉద్యోగుల గైర్హాజరు అంశాలను రాష్ట్ర ప్రధాన కార్యాలయంలోని ఏంఆర్‌ఐటి నుండి సీసీ కెమెరాలు డాటాల ఆధారంగా ఏ రోజు విధులకు హాజరయ్యారు.. ఎన్ని రోజులు విధులకు హాజరు కాలేదనే వివరాలు తెప్పించుకొని విచారిస్తే నిజానిజాలు బయటపడతాయి. ఇవేవీ కూడా పరిగణలోకి తీసుకోకుండా విచారణలో జాప్యం చేయడం, ప్రశ్నించిన వారికి సంజాయిషీ చెప్పి కాలయాపన చేయడం, ఉన్నతాధికారుల మెతక వైఖరి వలన ఇలాంటి ఘటనలు జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విధులకు హాజరు కాకుండా నెలనెలా జీతాలు తీసుకునే వారిపై ఓ కన్నేసి, నిజమని తేలితే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఉన్నతాధికారుల అండదండలతోనే

జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం, పట్టించుకోకపోవడంతో విద్యుత్ శాఖ పరిపాలన నిర్వహణ డొల్లతనా లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇదే అదునుగా అక్రమార్కులు జిల్లా కేంద్రంలో తిష్ట వేసి ఒకరిని మించి ఒకరు విధులు నిర్వహించకుండా తప్పించుకొని తిరుగుతూ సొంత కార్యకలాపాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టులు, ఫైనాన్స్ లు నడిపిస్తూ దొరలాగా, రెండు చేతుల సంపాదిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నారు. ప్రశ్నించిన వారిని డబ్బులు ఎర చూపి మాకు ఎవ్వరూ లేరు సాటి, మాకెవరు రారు పోటీ, అన్న విధంగా అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ దొరల్లాగా చలామణి అవుతున్నారు.

### జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం


విద్యుత్ శాఖలో నూతనంగా ఎస్.ఈగా బాధ్యతలు చేపట్టడం.. జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయ నిర్వహణలో పూర్తి పట్టు సాధించకపోవడమే కాకుండా యూనియన్ లీడర్ల కనుసన్నల్లో నడుచుకుంటున్నారనే ఊహాగానాలు విద్యుత్ శాఖలో వినిపిస్తున్నాయి. జిల్లా విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అక్రమాల గూర్చి దినపత్రికల్లో వార్తలు, యూనియన్ నేతల ఫిర్యాదులు, వినియోగదారులు ఫిర్యాదు చేసినప్పటికీ జిల్లా ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా విచారణ చేస్తున్నామన్న సమాధానం తప్ప శాఖపరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడటం లేదని పలువురు గుసగుసలాడుతున్నారు.

### పారదర్శకంగా విచారణ చేయాలి

సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఒక్కొక్కటిగా బయటపడుతున్న విద్యుత్ శాఖ కార్యాలయ అధికారుల అక్రమాలపై విచారణ పారదర్శకంగా చేసి విద్యుత్ శాఖ కార్య నిర్వహణ లోపాలను సరిదిద్ది, అక్రమాలకు పాల్పడినట్లు రుజువు అయితే శాఖాపరమైన చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడ్డారని విచారణలో రుజువైతే శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యుత్ శాఖ ఉద్యోగులు నాయకులు కోరుతున్నారు.

### సీఎండీకి ఫిర్యాదు చేసిన చర్యలకు వెనుకడుగు

సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్యాలయంలోని ఎంఆర్టి డివిజన్ సంగారెడ్డి, సంగారెడ్డి సర్కిల్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సదరు ఉద్యోగిపై 2 మే, 2025న ఫిర్యాదు చేసినప్పటికీ విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకొని, సిఎండికి పూర్తిస్థాయి నివేదిక అందజేయాల్సిన సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తాత్సారం చేయడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై, అధికారులపై దినపత్రికల్లో పలు కథనాలు ప్రచురితమవుతున్న నేపథ్యంలో నిజా నిజాలు నిగ్గు తేల్చి, విచారణలో అక్రమం అని తేలితే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యుత్ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.


Gmail
Sharath Kumar <sharathhhkumar1972@gmail.com>

MRT DVISION & ERO SANGAREDDY
1 message

Sharath Kumar <sharathhhkumar1972@gmail.com> Fri, May 2, 2025 at 10:45 PM
To: cmd@tgsouthernpower.org

SIR,

1) G.SRINIVAS Sr.Asst MRT Division Sangareddy Division at Sangareddy Circle is not attending to his official duties and paying salary every month by concerned drawing officer from October 2024, in the plea of Original Leader of 1104 Union. Please Conduct vigilance enquiry in to it and take necessary action please.

2) Sri.K.Dashrath, AAO/ERO/Sangareddy taking bribes from Smt.K.Shoba Rani, JAO/ADM & T.F.T. AT ERO Sangareddy, and paying full salary of the above JAO in absence of attending daily to her offical duty, please conduct vigilance enquiry in to the above matter take the necessary disciplinary action as per rules in VOGUE.

3) The AAO/ERO/Sangareddy has sold the old office records without the permission of the competent authority and beyond rule position on 16.03.2025.

REGARDS.

YOURS

### పారదర్శకంగానే విచారణ చేస్తున్నాం

శ్రీనాథ్, ఎస్. ఈ సంగారెడ్డి

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల పై వచ్చిన ఫిర్యాదుల మేరకు శాఖపరమైన ఎంక్వయిరీ జరుగుతుంది. ఎంక్వైరీ పూర్తి అయిన వెంటనే సంబంధిత విషయాలలో నిజమని తేలితే విద్యుత్ శాఖలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు ఎవరైనా సరే, ఎంతటి స్థాయిలో ఉన్నా సక్రమంగా విధులకు హాజరైతేనే నెల నెల జీతాలు తీసుకోవడానికి అర్హులు. అలా కాదని విధులకు హాజరు కాకుండా నెలనెలా జీతాలు తీసుకున్నారని విచారణలో తేలితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.





## పాశమైలారంలో...



# మరో అగ్ని ప్రమాదం!




- సిగాచీ ఘటన మరువకముందే పునరావృతం
- ఎన్విరో వేస్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీలో అగ్నిప్రమాదం
- అధికారుల నిర్లక్షానికి నిలువుటద్దం
- మామూళ్ళ మత్తులో తనిఖీలు నిల్
- సీఎం ఆదేశించినా స్పందించని అధికారులు



**పటాన్‌చెరు/ అమీన్‌పూర్, జూలై 13 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశ మైలారం పారిశ్రామికవాడలో సిగాచీ కంపెనీలో జరిగి భారీ పేలుడు ఘటన మరువకముందే తాజాగా మరో కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సంభవించిన ఈ ప్రమాదం అధికారుల నిర్లక్ష్యాన్ని, పారిశ్రామిక వాడల్లో భద్రతా ప్రమాణాల అమలుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. వివరాల్లోకి వెళ్తే.. పాశమైలారం పారిశ్రామికవాడలోని ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ కమ్ముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పలు ఫైర్ ఇంజిన్లతో మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఒక జెసిబి తో పాటు ఒక లారీ తగలబడింది. అసలు ఈ ప్రమాదాలకు గల కారణాలు, ఆస్తి నష్టం వివరాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. అయితే ఒక అగ్నిప్రమాదం జరిగిన కొద్ది రోజులకే అదే పారిశ్రామికవాడలో మరో ప్రమాదం జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇది పరిశ్రమల్లో భద్రతా నిబంధనల ఉల్లంఘనను, వాటిని పర్యవేక్షించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా సూచిస్తోంది. పారిశ్రామిక భద్రతపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారని తెలిసింది. పరిశ్రమలల్లో ఫైర్ సేఫ్టీ, కార్మాగార యాజమాన్య బాధ్యతలు, కార్మికుల రక్షణ వంటి అంశాలపై పరిశ్రమల శాఖ అధికారులు, ప్రభుత్వం అవలంబించే విధానాలను కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

### కనిపించని తనిఖీలు..

పాశమైలారం సిగాచీ పరిశ్రమలో భారీ పేలుడు ఘటనలో 52 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటన మరువక ముందే మరో పరిశ్రమలో అగ్గి ప్రమాదం జరగడం చూస్తుంటే పరిశ్రమల్లో నెలకొన్న డొల్లతనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అంతేగాకుండా పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలని హెచ్చరిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. సిగాచీ ఘటన తర్వాత ఇప్పటి వరకు ఏ ఒక్క పరిశ్రమలో తనిఖీలు చేపట్టక పోవడం శోచనీయం. పరిశ్రమల్లో సేఫ్టీ, కార్మికుల భద్రత, యంత్రాల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అధికారులు కంపెనీ నిర్వాహకులు ఇచ్చే మామూళ్ళకు తలొగ్గి యాజమాన్యాల కొమ్ము కాస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిశ్రమలను తనిఖీ చేయాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.






- సాంప్రదాయ పంటలకు భిన్నంగా పట్టు సాగు
- యువ రైతులకు ఆదాయ "పట్టు"
- తక్కువ శ్రమ, తక్కువ నీటితో మల్బరీ సాగు
- నెల నెల ఆదాయం చింతలేని వ్యవసాయం
- ఒకసారి మల్బరీ మొక్క నాటితే 20 ఏళ్ల వరకు ఉపయోగం

# పట్టుతో సాధించు

## మల్బరీ సాగు ఆదాయం బాగు

**మన భారతదేశంలో పట్టు వస్త్రాలకు ప్రత్యేక ఆదరణ శుభకార్యాలకు, దైవదర్శనలకు ,మరి ముఖ్యంగా మహిళలకు పట్టు వస్త్రాలు అంటే ఎనలేని మక్కువ ఆ పట్టు వస్త్రాలు తయారయ్యేది మాత్రం పట్టుపురుగులతో సాంప్రదాయ పంటలకు భిన్నంగా పట్టు పురుగుల పెంపకంతో పట్టు రైతులు " పట్టు" ను ఎంచుకొని రాణిస్తున్నారు. అందుకే యువ రైతులు ముందుకు వచ్చి పట్టు సాగుతో రాణించాలని, చిన్న సన్నకారు రైతులకు లాభదాయకమైనది తక్కువ పెట్టుబడి తక్కువ నీటితో పాటు పర్యావరణానికి అనుకూలమైనది రైతులు అధిక ఆదాయం పొందేల ప్రభుత్వం అందించే పలు ప్రోత్సాహకాలు.. సద్వినియోగం చేసుకొని పట్టు పురుగుల పెంపకం పై సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.**

_సిహెచ్ రవి గౌడ్, కౌడిపల్లి
( సిరి న్యూస్ )

### మల్బరీ పట్టు సాగు విధానం

పట్టుపురుగుల పెంపకంలో ముందుగా అనువైన నేలను ఎన్నుకొని సేరికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా



మొక్కలు లేదా కర్రలు తీసుకువచ్చి బోధల పద్ధతిలో పాలిథిన్ కవర్ ఉంచి డ్రిప్పు ఏర్పాటు చేసి మొక్కలు నాటుకోవాలి. డ్రిప్ పద్ధతికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది . రెండు ఎకరాల విస్తీర్ణం తీసుకున్నట్లయితే బీసీలకు 60 వేలు, ఎస్సీ ఎస్టీలకు 78 వేల రూపాయలు అలాగే ప్రోత్సాహం లభిస్తుంది.

### సబ్సిడీ పై షెడ్డు నిర్మాణం

షెడ్డు నిర్మాణం చేపట్టేందుకు గాను ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. రెండు లక్షల 25 వేలు నిర్మాణంకు షెడ్డు పూర్తి అయిన తర్వాత అంతర్గత సామాగ్రి స్టాండు, ట్రేలు జాలీలకు గాను అదనంగా పదివేల ఎనిమిది వందల రూపాయలు అందిస్తారు.

### షెడ్డు నిర్మాణం 1 యూనిట్ కు

తూర్పు ,పడమర దిక్కులను ఎంచుకొని 50 ఫీట్ల పొడవు, 24 ఫీట్ల వెడల్పు తీసుకొని గాలి వెలుతురు సమపాలలో వచ్చే విధంగా షెడ్డు ని నిర్మించుకోవాలి.



### నెలనెలా చక్కటి ఆదాయం

సుమారుగా 100 యూనిట్ల గాను 75 కేజీల పట్టుగుళ్ళు వస్తే ధర 500 పలికితే 37,500 రూపాయలు వస్తాయి అలాగే ప్రభుత్వం ఇన్సెంటివ్ రూపంలో ఒక కేజీకి 75 రూపాయలు అదనంగా అందిస్తుంది అంటే 5625 మొత్తం ఆదాయం 43 వేల ఒక వంద 25 రూపాయలు దీంట్లో సుమారుగా 10,000 ఖర్చు పోతే 33 వేల నికర ఆదాయం ఒక నెలకి వస్తుంది.



### ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం వెంటనే విడుదల కావాలి

**పాము ఆంజనేయులు , హార్టికల్చర్ రైతు ,పాంపల్లి**



ప్రభుత్వం అందించే ప్రోత్సాహం ప్రస్తుతం నిర్ణీత సమయంలో రావడంలేదని పట్టుగూళ్ళు కొనుగోలు చేసిన వెంటనే అందిస్తే రైతులకు మేలు జరుగుతుంది. అలాగే పట్టు సాగుకు అవసరమైన వీడర్లు, బ్రష్ కట్టర్లు, స్నేపర్లు రైతులకు సబ్సిడీ కింద అందిస్తే మరింత మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### నెల నెల ఆదాయం బాగుంది

**రైతు హలవత్ శ్రీనివాస్ నాయక్ , నాగ్సాన్ పల్లి**



వ్యవసాయంతో పాటు పట్టుపురుగుల పెంపకం చేపడుతున్నాను. దీంతో ప్రతి నెల ఆదాయం వస్తుంది సెరికల్చర్ అధికారుల ప్రోత్సాహం బాగుంది .మేం కుటుంబ సభ్యులమే పనులు చేసుకుంటాం యువ రైతులకు మేలైన సాగు.

### రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

**బండారి లింగయ్య,
ఏ ఎస్ ఓ సిరికల్చర్, మెదక్.**



మల్బరీ సాగు రైతులు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు .చిన్న సన్న కారు రైతులకు అనువైన ఎంపిక పట్టుపురుగుల పెంపకం అన్నారు. పట్టు రైతులకు క్షేత్రస్థాయిలో సలహాలు సూచనలు వారి వద్దకు వెళ్లి అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 35 నుండి 45 వరకు పట్టు రైతులు సాగు చేస్తున్నారన్నారు. పట్టుపురుగుల పెంపకం కు అవసరమయ్యే మందులు 50% రాయితీపై అందిస్తున్నామన్నారు. అలాగే మల్బరీ తోటకు రెండు ఎకరాల కు బీసీలకు 60,వేలు, ఎస్సీ, ఎస్టీలకు 78,వేలు, షెడ్డు నిర్మాణానికి బీసీలకు రెండు లక్షల 25 వేలు, ఎస్సీ, ఎస్టీలకు రెండు లక్షల 92,వేల 500 చొప్పున అందిస్తున్నామని ప్రభుత్వం అందించే ప్రోత్సాహకులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# బీసీలను మభ్యపెట్టడానికి రిజర్వేషన్ల పేరుతో నాటకం

- అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 13 (సిరి న్యూస్):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకానికి తెరతీసిందని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించారు. రిజర్వేషన్ లు అమలుచేయడంలో చిత్తశుద్ధి ఉంటే అధికార లోకి వచ్చి ఇరవై నెలలు ఎందుకు ఆగారని ఆయన ప్రశ్నించారు. ఆర్డినేన్స్ తేవడం అనేది పక్క రాజకీయ ఎత్తుగడ గా క్రాంతి కిరణ్ అభివర్ణించారు. అందోల్ లో ఆదివారం నియోజకవర్గ బి సి నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ లో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించాకా మళ్ళీ ఆర్డినేన్స్ తేవడం న్యాయాపరంగా ఎట్లా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ తీర్మానము కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగా గవర్నర్ కు ఆర్డినేన్స్ జారీ చేసే అధికారం ఉండదనే విషయం తెలిసి కూడా బి సి ప్రజలను మభ్య పెట్టడానికి ఆర్డినేన్స్ విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని అన్నారు. ఇదంతా స్థానిక సంస్థల ఎన్నికల స్టెంట్ అని ఆయన అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న బడ్జెట్ లో బి సి లకు బడ్జెట్ లో ఇరవై వేల కోట్లు, కాంటాక్ట్ లలో యాభై శాతం రిజర్వేషన్, పది లక్షల వడ్డీ లేని రుణాలు లాంటి అనేక హామీలను అమలుచేయకుండా తప్పించుకోడానికి ఈ కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసంచేసి ఇప్పుడు మళ్ళీ ఎన్నికల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ డ్రామా ఆడుతుందని ఆయన ఆరోపించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే గత 20 నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి చేయడంలేదు, ఎందుకు ఒప్పించలేకపోతున్నారు అని ఆయన ప్రశ్నించారు. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద బిల్లు పెండింగ్ లో ఉంటే దానికి సంబంధించిన ఆర్డినెన్స్ తేవడానికి వీలు లేదు అని భారత రాజ్యాంగంలో ఉంటే ఆర్డినేన్స్ ఎలా సాధ్యం అని ఆయన ప్రశ్నించారు. ఆందోల్ పార్టీ సీనియర్ నాయకులు లింగా గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, పైతరా సాయికుమార్, ఆందోల్ మాజీ ఎంపీపీ రామ గౌడ్ , శశికుమార్, టేక్మాల్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, అల్లాదుర్గం అధ్యక్షులు నర్సంహులు, రాయికోడ్, వట్పల్లి, మండల నాయకులు వీరారెడ్డి, వినోద్ గౌడ్, చౌటకూర్ మండల అధ్యక్షుడు శివకుమార్ తో పాటు బిసి నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న దప్పోల్ల రమేష్




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 12 (సిరి న్యూస్) :** దళిత ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా-గుంటూరు వారిచే డా.అంబేద్కర్ జాతీయ అవార్డు - 2015 ను ప్రముఖ కవి, రచయిత, ప్రజావాగ్గేయకారులు దప్పోల్ల రమేష్ అందుకున్నారు. ఆదివారం విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన విశ్వవిద్యాలయ 39వ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయం చైర్మన్ డా. స్వర్ణలతా దేవి, వైస్ ఛాన్సలర్ కృపాచారి అవార్డును ప్రదానం చేశారు. యూనివర్సిటీ చిహ్నంతో కూడిన మెడల్, మెమోంటో, సర్టిఫికెట్, నగదు బహుమతితో పాటు శాలువాతో సత్కరించారు. విశ్వవిద్యాలయం చైర్మన్ డా. స్వర్ణలతా దేవి, వైస్ ఛాన్సలర్ కృపాచారి మాట్లాడుతూ చిన్న నాటి నుంచే బాల గాయకుడిగా ప్రజా పోరాటాల్లో పాటై పోటెత్తిన దప్పోల్ల రమేష్ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో క్రియాశీలకంగా పనిచేయడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సాగిన తెలంగాణ, దండోరా, దళిత, బహుజన, ప్రజా పోరాటాల్లో నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రముఖడన్నారు. ఉద్యమానికి సాహిత్యోద్యమాన్ని జోడించి సాంస్కృతికోద్యమాన్ని నడిపిస్తున్న విలక్షణ కవి అని కొనియాడారు. గద్దర్, వంగపండు, మాష్టార్జీ వంటి ప్రజాకవుల వారసత్వ పరంపరలో భాగంగా దప్పోల్ల రమేష్ కళా ప్రదర్శన ద్వారా విశేష ప్రజాదరణ పొందుతున్నారని కొనియాడారు. సామాజిక సాంస్కృతిక ఉద్యమ సాహిత్య కళా తదితర బహుళ రంగాల్లో ఏకకాలంలో క్రియాశీలకంగా పనిచేయడం దప్పోల్ల రమేష్ కు మాత్రమే సాధ్యమని కొనియాడారు. చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. ఆర్థికంగా కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. అయినా ఇవేమీ ఆయన కార్యాచరణకు అడ్డంకిగా భావించలేదు. ఉద్యమ నిబద్ధత పట్టుదల క్రమశిక్షణతో కూడిన ఆయన సామాజిక సాహిత్య సాంస్కృతిక కళా జీవితపు త్యాగాన్ని పరిశీలించిన కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఇంతటి ఆచరణ వాది అయిన దప్పోల్ల రమేష్ కు ఈ అవార్డు ఇవ్వడం యూనివర్సిటీకి మరింత గౌరవం లభించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సత్కారం అనంతరం దప్పోల్ల రమేష్ తన పాట-ఆట-మాటలతో సభను అలరించాడు. బోలోరే జై భీం... జై జై బోలోరే జై భీం... పాట పాడుతున్నంత సేపు చప్పట్లతో ఆడిటోరియం మార్మోగింది. ఈ కార్యక్రమంలో దళిత్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో పస్కా పండుగ వేడుకలు



**కొండాపూర్, జులై 13 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించే పస్కా పండుగ కు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని దేవాలయంలో ప్రార్థనలు జరిపారు. అనంతరం పాస్టర్ పస్కా పండుగ వేడుక ప్రత్యేకతను బోధించారు. ఈ పస్కా పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని పస్కా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ పీటర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ మామిడిపల్లి అనిల్, ఏర్రోళ్ళ బాలయ్య, ఏసురత్నం, ప్యాట దేవయ్య, ప్రసాద్, జాన్ పాల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

- మెదక్ మిషన్ భగీరథ గ్రిడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 13 (సిరి న్యూస్) :** పెద్దారెడ్డిపేట గ్రామ సమీపంలో 1100 మి.మీ. డయా పైప్‌లైన్‌లో లీకేజీ సరిదిద్దే క్రమంలో ఈనెల 15-16 తేదీలలో మెదక్ నియోజకవర్గం మరియు ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలు మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని మెదక్ మిషన్ భగీరథ గ్రిడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయంపై మిషన్ భగీరథ గ్రిడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం మాట్లాడుతూ, పెద్దారెడ్డిపేట గ్రామ సమీపంలో 1100 మి.మీ. డయా పైప్‌లైన్‌లో లీకేజీ సంభవించిందని తెలుపుతూ . సోమవారం ఉదయం సరిదిద్దే పనిని చేపడుతున్నట్లు, అదనంగా, 90 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కర్మాగారంలో నిర్వహణ పనులు జరగాల్సి ఉందన్నారు. ఈ లీకేజీ కారణంగా, ప్రభావిత ప్రాంతాలలో మొత్తం మెదక్ నియోజకవర్గం మరియు ఆందోల్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. అందువల్ల, రెండు పనులను పూర్తి చేయడానికి రెండు రోజులు ఈనెల 15-16 రెండు రోజులు అవసరం. ఉందని తెలిపారు. జూలై 16 మధ్యాహ్నం నుండి నీటి సరఫరా తిరిగి ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రత్యామ్నాయ సరఫరాగా స్థానిక వనరులను ఏర్పాటు చేసుకోవాలని అన్ని మండలాలకు సమాచారం మేరకు తెలియజేయడం జరిగిందన్నారు. 16 వ తారీఖున మధ్యాహ్నం నుండి తిరిగి మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రోళ్లపాడ్ గ్రామంలో ఆషాడ మాసం బోనాలు

**అందోల్ జులై 13 (సిరి న్యూస్) :** ఆందోల్ మండల్ రోళ్లపాడ్ గ్రామంలో ఆషాడ మాసం పురస్కరించుకొని ఘనంగా బోనాల పండుగ అమ్మవారికి జరిపించారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు బోనాల పండుగ చూడడానికి భారీగా హాజరయ్యారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అంతేకాకుండా వర్షాలు బాగా కురవాలని గ్రామ ప్రజలు మొక్కుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ఊరు బాగుండాలని ఈ సంవత్సరం వర్షాలు బాగా కురవాలని భక్తుడు బోనాలతో మొక్కు తీర్చుకున్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ చింతకుంట సంజీవులు, కాంగ్రెస్ నాయకులు , చింతకుంట కిషోర్, పెద్దింటి బాలయ్య, దాస్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.








# రైతులకు సకాలంలో ఎరువులు

- మెదక్ జిల్లాలో పుష్కలంగా నిల్వలు
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట జూలై 13 (సిరి న్యూస్)** రైతులకు సకాలంలోఎరువులు అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, జిల్లాలో ఎరువుల కొరత లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఆదివారం కలెక్టర్ రాహుల్ రాజ్ పాపన్నపేట మండలం లక్ష్మీనగరం గ్రామంలోని ఓ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలు, ఈ-పాస్ యంత్రంలో అమ్మకాల నమోదు వివరాలు, అలాగే గోదాంలో నిల్వ ఉన్న ఎరువులు, పురుగు మందుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదు, అని కలెక్టర్ మీడియాకు వెల్లడించారు. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ఆయన గణాంకాలతో సహా తెలిపారు. రైతు సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు, వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా మరియు ఇతర ఎరువులు ప్రభుత్వం నుండి ప్రణాళికాబద్ధంగా అందజేయబడుతున్నాయని ఆయన వివరించారు. ఎరువుల విక్రయ కేంద్రాలు ఉన్న గ్రామాలకు మండలాలోని వివిధ గ్రామాలను మ్యాపింగ్ చేయాలని వ్యవసాయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి, వచ్చిన ఎరువులను క్రమబద్ధంగా రైతులకు అందించాలని సూచించారు. వ్యవసాయ సిబ్బంది ప్రతిరోజు ఎరువుల పంపిణీని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎరువుల కొరత సృష్టించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నాంచారమ్మ దేవతకు ఆషాడ మాస బోనాలు



**అల్లాదుర్గం.. జులై 13 (సిరి న్యూస్)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడమాస బోనాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఆదివారం ఆషాడ మాస బోనాల సందర్భంగా ఈత నాంచారమ్మ దేవతకు ఘనంగా బోనాలు సమర్పించారు. సందర్భంగా కాన్సిరాం నగర్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశా రు. పెద్ద సంఖ్యలో బొట్టు బోనం సమ ర్పించి అమ్మవారికి మొ క్కులు తీర్చుకున్నారు. హైద రాబాద్ ప్రసిద్ధ జోగిని మ హాల క్ష్మి బొట్టు బోనంతో విన్యాసాలతో పలువురిని ఆకట్టు కుంది. బోనాల మహోత్సవం సంద ర్భంగా పోతురాజుల విన్యాసం, డప్పు చప్పు ళ్ళు, శివసత్తులు పూనకాలు ఆకట్టుకున్నాయి. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు బాల కిషన్, రమేష్, సాయిలు, తదితరులున్నారు.







# పొడిచ్చన్ పల్లి పీహెచ్‌సీ తనిఖీ

- వైద్య సేవలకు ప్రశంసలు
- రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్
- సేవలు బాగున్నాయని ధృవీకరణ.
- పీహెచ్‌సీల పనితీరుపై కలెక్టర్ పూర్తి సంతృప్తి
- కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట జూలై 13 (సిరి న్యూస్)** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పీహెచ్‌సీ లో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది పనితీరు అత్యంత అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సగర్వంగా కొనియాడారు. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో వారి నిబద్ధత, అంకితభావాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**ఆకస్మిక తనిఖీ' ప్రత్యక్ష నిఘా!**

ఆదివారం నాడు, పాపన్నపేట మండలం పొడిచ్చన్ పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో, ఆయన పీహెచ్‌సీలోని హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది ఇనపేషెంట్లు, ఔట్‌పేషెంట్లు వస్తున్నారు, మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయా వంటి కీలక వివరాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు.

**రోగులతో ప్రత్యక్ష సంభాషణ - 'నిరంతర సేవలు' ధృవీకరణ!**

అనంతరం, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల నాణ్యత, అందుబాటుపై ఆరా తీశారు. నిరంతరం వైద్య సేవలు అందుతున్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేవని రోగులు చెప్పడంతో, కలెక్టర్ గణనీయమైన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది వైద్య సిబ్బంది సమర్థతకు నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు.

**కలెక్టర్ ఆదేశం అన్ని పని దినాల్లో' పూర్తి హాజరు తప్పనిసరి!**

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడంలో పీహెచ్‌సీల పాత్ర కీలకమని గుర్తుచేస్తూ, వైద్య అధికారులు, సిబ్బంది అన్ని పని దినాల్లో విధిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దీక్ష మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులపై కనికరం కరువు



**శివ్వంపేట జూలై 13 (సిరిన్యూస్)** దేశానికి అన్నం పెట్టె రైతన్ననే శివ్వంపేట మండల కరెంట్ అధికారులు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. కాయ, కష్టం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న అన్నదాతలను మండల విద్యుత్ అధికారులు ఆగమాగం చేస్తున్నారు.పంటలు సాగు చేసుకుందామంటే కరెంట్ అధికారులు కనికరం చూపించడం లేదని, విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా కరెంట్ అధికారులు తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ట్రాన్స్ పార్మర్ వద్ద రైతులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం..గత ఐదు సంవత్సరాల క్రితం రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల విఠల్, బొగ్గుల గోపాల్, గోపాల మల్లయ్య తమ వ్యవసాయ పొలానికి బోరు మోటార్ల వినియోగం కోసం విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ గురించి డీడీలు కట్టారు.మూడు డీడీల ప్రకారం అధికారులు రత్నాపూర్ శివారు బాట మీద పొలంలో కరెంట్ ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు చేసి కనెక్షన్ ఇచ్చి విద్యుత్ సరఫరాను అందజేశారు. కాని అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వల్ల పొలంలోకి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని భావించిన రైతులు ట్రాన్స్ పార్మర్ ను అక్కడి నుండి కొంత దూరానికి తరలించారు.ఇదే రైతులు చేసిన పెద్ద తప్పుగా విద్యుత్ అధికారులు భావించి గత యాసంగి పంట నుండి ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా నిలుపుదల చేశారని, ఇప్పుడు వానాకాలం పంటకు కనీసం వరి తుకం కూడ పోసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కరెంట్ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనికరించడం లేదని రైతులు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, రత్నాపూర్ బంజ నాగయ్య పొలం దగ్గర, బాట మీద పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.





# విద్యుత్‌పై కలెక్టర్ ఫోకస్

- విద్యుత్ సరఫరాలో లోటుపాట్లకు తావులేదు
- రైతులకు ఇబ్బందుల్లేకుండా విద్యుత్ సరఫరా
- ఓవర్‌లోడ్ లేకుండా నాణ్యమైన కరెంట్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట జూలై 13 (సిరి న్యూస్)** జిల్లాలోని రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టంగా హామీ ఇచ్చారు. ఆదివారం పాపన్నపేట మండలం పొడిచ్చన్ పల్లి సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, జిల్లాలో విద్యుత్ వినియోగం, మరియు దానికనుగుణంగా విద్యుత్ శాఖ తీసుకుంటున్న నిర్దిష్ట చర్యలపై సిబ్బందిని కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా, పూర్తి ప్రణాళికతో నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తున్నాం అని చెప్పారు. విద్యుత్ సరఫరాలో ఏవైనా లోపాలు తలెత్తితే, వాటిని యుద్ధ ప్రాతిపదికన, అత్యంత వేగంగా పరిష్కరించడంతో పాటు, భవిష్యత్తులో మళ్ళీ ఆ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఎటువంటి ఓవర్ లోడ్ లేకుండా, అత్యున్నత నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా, విద్యుత్ వినియోగదారులు వెంటనే, ఎటువంటి జాప్యం లేకుండా 1912 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసే విధంగా ఈ అత్యవసర నంబర్‌ను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు

# పట్టింపులో నిర్లక్ష్యం

- పార్టీ ఎజెండా కార్యక్రమాలకు పెద్దపీట
- మున్సిపల్ పరిధిలో డెంగ్యూ సోకిన పోనీ వైనం
- నాయకులతోపాటు అధికారులది కూడా అదే పరిస్థితి
- అధికారుల నిర్లక్ష్యంపై నాయకుల అదుపు లేదు
- విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**రామయంపేట జులై 13 (సిరి న్యూస్)** అధికార పార్టీ నాయకులు కేవలం ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలకు ముందుకు రావడం ప్రజల కష్టాలకు వెనక్కు వెళ్లడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా నాయకులు సమస్యల నుంచి కాపాడుతామని ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రచారంలో ముందుండి నడిపించిన వైనం, ఇప్పుడు రామాయంపేట సమస్యలు కుప్పలుతిప్పలుగా పేరుకపోతున్నాయి.ఎమ్మెల్యే పరిధిలో లేని సమస్యలు స్థానిక అధికార నాయకులు పనిచేయవలసి ఉన్న సమస్యలు పెరిగిపోతున్నాయి.కానీ కాంగ్రెస్ నాయకుల స్పందన ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు బాధితులు అంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు లాంటి కార్యక్రమాలను ఎమ్మెల్యే తరపున సంక్షేమ పథకాలను రామాయంపేటకు మండలానికి అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు సమస్యలపై ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఎమ్మెల్యే వచ్చిన కార్యక్రమాలను చేసి చేతులు దులుపుకుంటున్నారంటున్న రు. పార్టీ ఎజెండా ప్రచార కార్యక్రమాలను అట్టహాసంగా, ఆడంబరంగా నిర్వహిస్తూ ఎమ్మెల్యే దృష్టిలో పడడానికి పోటీపడుతున్నారు. అధిష్టానం ఆదీ నాయకుడు ఇటీవల పరిశుభ్రత లేక మున్సిపల్ పరిధిలోని డెంగ్యూ వ్యాధి వచ్చిన ప్రాంతం పరిశుభ్రత పై మున్సిపల్ అధికారులను కానీ వైద్య అధికారులను ఆదేశాలిచ్చి నడిపించవలసిన స్థానిక నాయకులకు అధికారులపై ఏమాత్రం అదుపు లేదు. ఈ విషయంలో కనీసం స్పందన కూడా వారి నుండి కరువైంది. చిత్తశుద్ధి ఉంటే ప్రజాక్షేత్రంలోకి రావాలని అని ప్రజలు అడుగుతున్నారు.ఎన్నికలప్పుడు ముందు ఉండి హామీ ఇచ్చిన స్థానిక నాయకు లు సరే ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు.జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకున్న వరకు కూడా సమాచారం లేకపోవడం శోచనీయం అంటున్నారు . అభివృద్ధిపై మాటలు చెబుతున్న ఒక అంగుళం కూడా ముందుకు లేక పట్టణంలో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోవడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ముందుకు వస్తారని ప్రజల కష్టాలకు సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు మారాలని ప్రజలు అంటున్నారు.

## ఏడుపాయల వన దుర్గా భవాని

# అద్భుత దర్శనం

- ఆషాఢం మూడో ఆదివారం భక్తులకు కనుల పండుగ
- సిబ్బంది కొరతతో భక్తుల అవస్థలు
- పాల సముద్రం నుండి ఉద్భవించిన వన దుర్గాదేవి రూపంలో అమ్మవారి దర్శనం!



**పాపన్నపేట జూలై 13 (సిరి న్యూస్)** ఆషాఢ మాసం మూడో ఆదివారం, సెలవు రోజు కావడంతో ఏడుపాయల శ్రీ వన దుర్గా భవాని పుణ్యక్షేత్రం భక్తు లతో కిటకిటలాడింది. పచ్చని వనంలో వన దుర్గాదేవిగా అమ్మవారు ఇచ్చిన అద్భుత దర్శనం భక్తులకు అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది.

**పంచామృత అభిషేకం, కనుల పండువైన అలంకరణ** తెల్లవారుజాము నుండే అమ్మవారికి పంచామృతాలతో అర్చకులు అభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వన దుర్గా భవాని అమ్మవారిని వివిధ రకాల మొక్కలు, వృక్షాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ ప్రత్యేక అలంకరణలో అమ్మవారు పాల సముద్రం నుండి ఉద్భవించిన వన దుర్గాదేవి వలె అద్భుతంగా దర్శనమిచ్చారు. ఈ మనోహర దృశ్యం భక్తులకు కనుల పండుగ చేసింది.

**భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల**

ఆషాఢ మాసం ఆదివారం సెలవు రోజు కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు ఏడుపాయలకు తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల జనసందోహంతో నిండిపోయింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

**సిబ్బంది కొరత**
**భక్తులకు తప్పని ఇక్కట్లు**

అయితే, భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ, ఆలయ సిబ్బంది కొరత కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్యూలైన్లు లో భ క్తులు నిండిపోవడం దర్శనం కోసం అధిక సమయం పడుతుండటంతో భక్తు లు అసౌకర్యానికి గురయ్యారు.భక్తుల రద్దీకి అనుగుణంగా సిబ్బందిని ఏర్పా టు చేయకపోవడంపై పలువురు భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

# ఘనంగా ఎల్లమ్మతల్లి బోనాలు



**నర్సాపూర్, జూలై 13 (సిరి న్యూస్):** నర్సాపూర్ పట్టణంలో రాయ రావు చెరువు పైన గత ఐదు సంవత్సరాల క్రితం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మించారు ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని,రెండవ వారం ఆదివారం రోజున పట్టణంలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు కుమ్మరి సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సునితా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లో పాడి పంటలు బాగుండాలని,రైతులందరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ బోనాల కార్యక్రమంలో మాజీ బల్దియా అధ్యక్షులు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్,నాయకులు సత్యం గౌడ్,సూరారం నర్సింలు,పట్టణ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,మాజీ కౌన్సిలర్ లు కుమ్మరి నాగేష్,బాల్ రెడ్డి,తంగేడు పల్లి ఆంజనేయులు,రాంచందర్, వినయ్,ఆనంద్,దేవాలయ నిర్వాహకులు పట్టణ సంఘం అధ్యక్షులు కుమ్మరి రమేష్, దేవాలయ అధ్యక్షులు జ్ఞానేశ్వర్,ఆలయ నిర్వాహకులు సురేందర్,చెన్నయ్య, రసన్, సంజీవ్ , లక్ష్మణ్,రాజు, భూషణం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాత నల్లపోచమ్మ
# అమ్మవారి బోనాలు

- బోనమెత్తిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ టౌన్ జులై 13 (సిరిన్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలో ఆషాడ మాసం పురస్కరించుకొని పట్టణ ముదిరాజ్ సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ జాతర వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగ ఉత్సవాలలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకొని నల్ల పోచమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్రంలో వర్షాల సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని నల్ల పోచమ్మ తల్లిని కురుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు సున్నం నరేష్,సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, గడ్డమీద కృష్ణ గౌడ్, లింగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆర్కె శ్రీనివాస్, జీవన్ రావు, నాయకులు గౌస్, సంతోష్, ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమ్మ కృపాకటాక్షాలతో
# సుభిక్షంగా ఉండాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి



**కౌడిపల్లి జులై 13 (సిరి న్యూస్)** గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ తల్లి కరుణ కటక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట బాగా ఉండాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. ఆదివారం ఆషాడ బోనాలు భాగంగా మండల కేంద్రమైన కౌడిపల్లి లో బోనాల జాతర అత్యంత భక్తులతో గ్రామస్తులు నిర్వహించారు.గ్రామంలో సాయంత్రం అందంగా అలంకరించిన బోనాలను సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకొని పోతరాజుల విన్యాసాలు ,డప్పుల దరువులు ,డీజే సౌండ్ డప్పుల మోతలతో గ్రామ ప్రధాన విడుదలకుండా భారీగా తరలి వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి హాజరయ్యారు. బోనాల ఉత్సవ కమిటీ సుహాసిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆషాడ మాసం బోనాలు ఎంతో ప్రత్యేకమన్నారు. ఈకార్యక్రమంలో బోనాల కమిటీ ఉత్సవ సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ,యువకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆషాడమాసం పూజల్లో
# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూలై 13 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు మండల పరిధి బానూరు గ్రామం లోని శ్రీశ్రీశ్రీ ధన మైసమ్మ ఆలయంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఎన్నిక




**పెద్ద శంకరంపేట జులై13.( సిరి న్యూస్)** పెద్దశంకరం పేట పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులు దాదిగారి గంగాధర్, అధ్యక్షులుగా కందుకూరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా చకిలం సంతోష్ కుమార్, కోశాధికారిగా మునీగాల సంఘం, ఉపాధ్యక్షులుగా రాగం సిద్దేశ్వర్, గడ్డం మల్లేశం, సహాయ కార్యదర్శిగా మద్దికుంట రమేష్, పాపిశెట్టి సంతోష్, దాదిగారి నరేష్, సహాయ కోశాధికారులుగా రాగం శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, దాదిగారి సంతోష్ లను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.. నూతన కమిటీ శ్రావణమాసంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు..

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**చేగుంట జులై 13 (సిరి న్యూస్)** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన చేగుంట మండలంలో చోటుచేసుకుంది, కుటుంబీకుల స్థానికుల, కథనం ప్రకారం,వ్యవసాయ పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఫీజు వైర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన చేగుంట మండలం బోనాల గ్రామంలో సాయంత్రం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు మురాడి చిత్తం ( 54) గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ కి విద్యుత్ సరఫరా కాకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు వైర్ వేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కి కొడుకు రాజు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.





# మతసామరస్యానికి ప్రతీక మంబాపూర్ ఆలీ అబ్బాస్ జాతర

- గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల (సిరి న్యూస్)** మతసామరస్యానికి ప్రతికగా నిలిచే ఆలీ అబ్బాస్ జాతర గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో ప్రారంభం కానున్నది. మొహరం పండుగ తర్వాత పది రోజులకు పీర్లను ఆలీ అబ్బా సమీపాన గల మసీదులో పెద్ద పీర్లను నిలబెట్టడం జరుగుతుంది . ఈ పీర్లను నిలబెట్టిన స్థలంలో ప్రతిరోజు కుల మతాలకు అతీతంగా పూజలు నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా పది రోజులపాటు సాయంత్రం పూట హిందూ ముస్లిం అనే తేడా లేకుండా యువతి యువకులు పెద్దలు పలు సాం స్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా ఇక్కడ ముస్లింల కన్నా హిందువులే ఎక్కు వగా ఈ పండుగను జరుపుకోవడం విశేషం. ఈ జాతరకు మండల ప్రజలే కా కుండా చుట్టు పక్కల మండలాలైనా నర్సా పూర్, శివంపేట్, జిన్నారం, కౌడిపల్లి, హత్నూర, హైదరాబాద్ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. గత వారం రోజుల నుండి నాజ్ పేరుతో పూజలు నిర్వహించడం జరుగుతుంది . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా ఆలయ కమిటీ తగు చర్యలు తీసుకుంటున్నారు.

**శుక్రవారం జాతర**

మంబాపూర్ గ్రామంలో జరిగే పీర్ల పండుగలో భాగంగా 17 నాడు రాత్రి పీర్లు లేచుట, 18 నాడు గ్రామంలో జాతర, 19 నాడు గ్రామ సమీపంలోని మంబ చెరువు లో నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

మంబాపూర్ పీర్ల పండుగ సందర్భంగా గోడ పత్రికను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ తలారి దయానంద్, వార్డు సభ్యులు మద్దూరి లక్ష్మణ్, గొట్టిముక్కుల రాజు, నీరుడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అతిత్వరలో దివ్యాంగులతో సమావేశం

- సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం
- గతంలో 450 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు అందించాం
- భవిష్యత్తులోనూ అండగా ఉంటాం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ సముచిత ప్రాధాన్యత
- పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూలై 13 (సిరి న్యూస్):** శారీరక, మానసిక వైకల్యాలతో జన్మించినప్పటికిని వారి ప్రతిభ, పట్టుదలతో అద్భుతమైన విజయాలు సాధించే గొప్ప శక్తి దివ్యాంగులకు ఉందని, పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గం లోని దివ్యాంగులతో అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సాయంత్రం నియోజకవర్గంలోని పలువురు దివ్యాంగులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం వారితో మాట్లాడుతూ.. దివ్యాంగులందరినీ సొంత కుటుంబ సభ్యుల వలే కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న కష్టాలను స్వయంగా తెలుసుకుని.. నియోజకవర్గ పరిధిలోని 450 మంది దివ్యాంగులకు ఐదు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందుకు స్పందించిన దివ్యాంగులు.. మీరు అందించిన ద్విచక్ర వాహనాల ద్వారానే క్యాంపు కార్యాలయం వరకు వచ్చామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లోనూ దివ్యాంగులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.. ఇల్లు లేని దివ్యాంగులకు సొంత స్థలం ఉంటే ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పాటు.. స్థలాలు లేనివారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు అందరితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సిగాచి పరిశ్రమ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి

- దినసరి వేతన కార్మికులతో విధులు
- యాజమాన్యం అత్యాశే 52 మంది ప్రాణాలు కారణం
- ఇటు యాజమాన్యం. అటు కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి
- జిల్లా కార్మిక శాఖ అధికారికి కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్
- భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు



**పటాన్ చెరువు, జూలై 13 (సిరి న్యూస్) :** నిపుణులైన కార్మికులు విధులు నిర్వర్తించాల్సిన చోట దినసరి కూలీలతో విధులు నిర్వహించడం మూలంగానే సిగాచి పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. యాజమాన్యం అత్యాశ, కక్కుర్తి మూలంగా 52 మంది కార్మికులు మృతి చెందడంతో పాటు.. మరో 30 మంది కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని అన్నారు.ఈ ఘోర దుర్ఘటనకు కారణమైన సిగాచి పరిశ్రమ యాజమాన్యంతో పాటు.. దినసరి కార్మికులను ప్రమాదకర విధులకు పంపిన సంబంధిత కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి.. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రవీందర్ రెడ్డిని పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో డిసిఎల్ రవీందర్ రెడ్డి తో ఎమ్మెల్యే జిఎంఆర్ పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా పటాన్చెరు నియోజకవర్గంలోని పారిశ్రామికవాడలలో గల పరిశ్రమలలో జరుగుతున్న కార్మికుల హక్కుల ఉల్లంఘన పై చర్చించారు. ప్రధాన పరిశ్రమల తో పాటు చిన్న, మధ్య తరహా కెమికల్, ఫార్మా పరిశ్రమలలోని అత్యంత ప్రమాదకరమైన విభాగాల్లో అత్యంత శిక్షణ పొందిన ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్, క్యాజువల్ కార్మికులతో పాటు దినసరి కూలీలతో విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కూలీలకు విధులకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధిక డబ్బులు ఇస్తామంటూ కాంట్రాక్టర్లు కార్మికులను ప్రమాదాల్లోకి నెట్టేస్తున్నారని తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే ఈ అంశాలు వెలుగు లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులైన ఈఎస్ఐ, పీఎఫ్, సేఫ్టీ షూస్ లాంటివి సైతం కల్పించకపోవడం తో పాటు. వారికి సంబంధించిన ఎటువంటి రికార్డులు నమోదు చేయకుండా ప్రమాదకర విధుల్లోకి పంపిస్తున్నారని తెలిపారు. యాజమాన్యాల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అత్యాశ వేలాది మంది కార్మికుల కుటుంబాల జీవితాలను ప్రమాదంలోకి నెట్టి వేస్తోందని తెలిపారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తో పాటు కార్మిక శాఖ విభాగం అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం తగ్గుతాయని తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి ప్రమాదాలు చోటు చేసు కోకుండా ఉండాలంటే నిరంతర తనిఖీలతోపాటు లేబర్ కాంట్రాక్టర్లపై నిఘా ఉంచాలని కోరారు.



**వైవిధ్య భరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు గారి మరణం చాలా బాధాకరం సుమారుగా నాలుగు దశాబ్దాల పాటు సినీ ,నాటక, రంగాలకు ఆయన చేసిన కళా సేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయం, విలన్ గా, క్యారెక్టర్ గా ,ఆర్టిస్ట్ గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి, ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రావియాకుపై వేసిన చిత్రంతో శ్రద్ధాంజలి ఘటిస్తూ చిత్రపత్ర నివాళి. లిప్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్. -నారాయణఖేడ్ (సిరి న్యూస్)**

# నూతన కాలనీలకు మిషన్ భగీరథ మంచినీరు



- పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్ జులై 13 (సిరి న్యూస్)** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య కాలనీలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచినీటి నల్ల కనెక్షన్లను ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గతంలో అమీన్ పూర్ అంటేనే మంచినీటి కొరతకు కేరాఫ్ అడ్రస్ గ నిలిచేదని, గత దశాబ్ద కాలంగా ప్రణాళిక బద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు, మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం ఇంటింటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తు న్నామని మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బంధం కొమ్ము రిజర్వాయర్ సైతం ప్రారంభిస్తామని తెలిపారు. మంచినీటి కొరత ఏర్పడకుండ ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ డీజీఎం చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట. జూలై 13. (సిరి న్యూస్)** యువత వ్యాపార రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ అన్నారు. మద్దికుంట చౌరస్తాలో అబ్దుల్ హర్షద్ మరియు అజారుద్దీన్ లు నూతనంగా ఏర్పాటు చేసిన డెక్కన్ దేసీ దాబాను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలంటే వ్యాపార రంగంలో రాణించినట్లయితే ఆర్థికంగా వారు ఎదుగుతారు, ఇతరులకు కూడా జీవనోపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు నిర్వాహకులు అబ్దుల్ హర్షద్, అజారుద్దీన్ లు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మద్దికుంట మాజీ సర్పంచ్ ఆరీఫ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆరిఫ్, డెక్కన్ దేసి దాబా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు ఆలయం ముస్తాబు..

- ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద చెత్తాచెదారం తొలగింపు
- సిరి కథనానికి స్పందించిన మున్సిపల్ సిబ్బంది

సిరి ఎఫెక్ట్

**అందోల్ జులై 13 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన ఆందోల్ గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్న ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆషాఢ మాసం బోనాల పండుగకు ముస్తాబవుతుంది. సిరి డిజిటల్ దినపత్రికల్లో శిలావస్థకు ఎల్లమ్మ తల్లి దేవాలయం అనే కథనాన్ని ప్రచురించడం జరిగినది. మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి అక్కడ ఉన్న చెత్తాచెదారని తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.







# రోడ్డు కబ్జా

**నారాయణఖేడ్ జూలై 13 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల్ హంగీర్గా కె గ్రామ పరిధిలోని శ్యామా నాయక్ తండాకు గల మట్టి రోడ్డును సంపంగి గోల్డెన్ వ్యాలీ అనే రియల్ ఎస్టేట్ సంస్థ రోడ్డును కబ్జా చేసి నడీ రోడ్డుపై సిమెంట్ స్తంభాలు పాతి ఇనుపకంచెను వేయడం జరిగింది. శ్యామా నాయక్ తాండవాసులు వారి నిత్యవసరాల నిమిత్తం పక్కనున్న కొండపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి ఒక కోటి నాలుగు లక్షలు రూపాయలు బీటీ రోడ్డును శాంక్షన్ చేయించారని తెలిపారు. ఎలక్షన్ రావడం వలన పనులు ఆగిపోయినాయి ప్రస్తుతం ఆ తాండ రోడ్డును కూడా కబ్జా చేసి ఆ తాండవాసులకు వైద్య నిమిత్తం అంబులెన్స్ కూడా వెళ్లకుండా గర్భిణీ స్త్రీలు ముసలి వాళ్లు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి బయటి ప్రపంచానికి రోడ్డు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి శ్యామ్య నాయక్ తండాకు రోడ్డును వేయవలసిందిగా మాజీ జెడ్పీటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ తెలియజేసినారు. వారితోపాటు తండావాసులు జైపాల్,రమేష్, విట్టల్, పాల్గొన్నారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



**సదాశివపేట.జులై 13 (సిరి న్యూస్)** . సదాశివపేట పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆషాడమాసం పురస్కరించుకొని బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు . మహిళలు బోనాల నెత్తిన పెట్టుకొని పట్టణ పురవీధుల గుండా దుర్గాభవాని మాతవరకూ చేరుకున్నారు. ఊరేగింపులో కళాకారుల ఆటపాటలు, శివ సత్తుల పూనకాలు, యువకుల నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ అందర్నీ చల్లగా చూడాలని గ్రామ దేవతను వేడుకున్నారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గౌడ సంఘం బోనాల లో పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, గౌడ్ ఉపాధ్యక్షులు పెద్ద గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రఘు గౌడ్, కాశి గౌడ్, శంకర్పల్లి శ్రీను, వై నాగరాజ్ గౌడ్, ఎర్రోళ్ల రమేష్ గౌడ్ , కొవ్వూరి రామన్న గౌడ్, ఎర్ర నాగరాజ్ గౌడ్, ఎర్ర నరసింహాగౌడ్, పవన్ గౌడ్, సుధాకర్ గౌడ్, మదన్ గౌడ్, గడీల కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్లు శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, నల్ల సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

**పటాన్ చెరువు, జూలై 13 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ప్రాంతం లో మానవతా సేవలకు మద్దతుగా గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఎం డి ఆర్ ఫౌండేషన్, మరోసారి తన సానుభూతి చాటుకుంది. ఇటీవల గుర్తు తెలియని ఓ అనాధ మృతదేహం ఎం డి ఆర్ ఫౌండేషన్‌కు అప్పగించబడింది. అతనికి సంబంధించిన వివరాలు లభించకపోవడంతో, కుటుంబం ఉందో లేదో తెలియకపోవడంతో మానవతా దృక్పథంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ తామే అతనికి కుటుంబ సభ్యులమని భావించి సంపూర్ణ లాంచనాల తో అంత్యక్రియలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు మాట్లాడుతూ, "అనాధ మృతదేహం అని పేర్కొనడం కన్నా, ఇది దేవుడు మాకు అప్పగించిన ఒక బాధ్యత గా బావిస్తున్నట్లు చెప్పారు. ఎవరి సాయం లేకపోయినా, చివరి క్షణాల్లో మనుషులుగా మనం చూపవలసిన ప్రేమ, గౌరవమే నిజమైన మానవత్వం అని అన్నారు. అందుకే మా ఫౌండేషన్ నిరంతరం ఈ సేవలు చేస్తోందని తెలియజేశారు. మరిన్ని సేవలు, విస్తృతంగా కొనసాగించాలన్న సంకల్పంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ ముందడుగులు వేస్తోందని తెలిపారు.

# కట్ట మైసమ్మకు బోనాలు



**నారాయణఖేడ్ జూలై 13 (సిరి న్యూస్):** ఖేడ్,పట్టణంలోని కట్ట మైసమ్మ ఆలయంలో ఆషాడ మాస బోనాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని నెహ్రూ నగర్ నుండి మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో శివసత్తుల ఆటలతో నృత్యాలు చేస్తూ బోనాల కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమంలో కట్టమైసమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో బోనాల ఉత్సవాలు

- **ఉత్సవాల్లో పాల్గొన్న టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్)** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సంజీవ నగర్ శాంతినగర్ పలు కాలనీవాసులు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఉద్యానవనంలో గల ఎల్లమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు. బోనాల జాతరతో కిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి బోనాలను సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారిని కోరుకున్నట్లు నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాల పండుగ



**గుమ్మడిదల జులై 13 (సిరి న్యూస్)** పురపాలక సంఘం గుమ్మడిదలలో ఆనంద ఉత్సవాల మధ్య ప్రజలు పోచమ్మ పండుగను జరుపుకున్నారు. ఆదివారం గ్రామంలో ఉదయం నుండే పండుగ వాతావరణం ఏర్పడింది. మైకుల హోరుతో గ్రామం దద్దరిల్లిపోయింది. అమ్మవారి పేర ఎడ్ల బండిపై గ్రామంలో ప్రధాని వీధుల గుండా ఊరేగించారు. సాయంత్రం కులాలకు అతీతంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై ధరించి భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ముదిరాజ్ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గ్రామంలో బోనాల పండుగ నిర్వహించారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం

- **ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 13 (సిరి న్యూస్) :** ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పీచేర్యాగడి జెడ్ పి హెచ్ స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ ఉద్యోగ విరమణ అభినందన సభను సంగారెడ్డి జే ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుకు ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా పట్లోళ్ల సురేష్‌ను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సిడిసి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కు సన్మానం

**సదాశివపేట.జూలై 13 (సిరి న్యూస్)** సదాశివపేట వీరశైవ లింగాయత్ ముద్దుబిడ్డలు పట్లోళ్ల అపర్ణ శివరాజ్ పాటిల్ సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా దిగ్విజయంగా కాలపరిమితి పూర్తి చేసిన సందర్భంగా జిల్లా వీరశైవ లింగాయతులు మాజీ జిల్లా అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమున్ముందు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ముక్కోటి దేవతలను వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఎడ్ల బజార్ అధ్యక్షులు గందిగె రాజు, కవిత సమాజ సభ్యులు, యువజన అధ్యక్షులు మల్లికార్జున్, బిందు రామకృష్ణ, పట్లోళ్ల శివరాజ్, కరుణ రాజన్న, శోభవతి అశోక్ రాజ్, చంద్రకళ భరతప్ప, గణేశం, అమర్నాథ్, మంజుల కౌలాస్, నిర్మల, గీతమ్మ, శ్రీదేవి, అనిత, రమాదేవి, జంగమ గురువులు అడివయ్య స్వామి చేతుల మీదుగా ఆశీర్వదించడం జరిగింది.



# మహంకాళి అమ్మవారికి బంగారు ఆభరణాలు



**సదాశివపేట. జులై 13 (సిరిన్యూస్)** సదాశివపేట పట్టణం లోని మహంకాళి జాతర మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మహంకాళి అమ్మవారికి కమ్మలు మరియు ముక్కుపుడక వంటి బంగారు ఆభరణాలను స్వంతంగా చేయించి అమ్మవారికి సమర్పించి, తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, తనయుడు మనోజ్ తో కలిసి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఓడి బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు వారి మిత్రులు పిల్లోడి విశ్వానాథం, బగిలి విష్ణు, నర్సింలు, తాలెల్మ రాము, బోయిని రమేష్, బామిని రవి, రాగం అనిల్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 13 (సిరి న్యూస్) :** సంగారెడ్డి లోని తొమ్మిదవ వార్డు ఆర్టీసీ కాలనీలో సిసి రోడ్డు పనులను టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీశైలం ఆధ్వర్యంలో 30 లక్షలు నిధుల తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీజీఐ ఐ సి చైర్మన్, నిర్మల జగ్గారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కూన సంతోష్, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్, రాజు స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు ఆర్టీసీ కాలనీవాసులు, మాణిక్ రెడ్డి, విట్టల్ రెడ్డి, అశోక్ రెడ్డి, వినోద్ రెడ్డి, రాజేశ్వర్, జవహర్, సురేష్‌గౌడ్, విక్రమ్, సూర్య ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో వీధికుక్కల బీభత్సం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 13 (సిరి న్యూస్) :** సంగారెడ్డి మున్సిపాలిటీలో గల 6 వార్డు శాంతినగర్,7 వార్డు కల్వకుంట వార్డులలో వీధి కుక్కలు దారి వెంట వెళ్లే పాదాచారులను వెంటపడి గాయాల పాలు చేస్తున్నాయి. ఇప్పటికే చాలామంది శాంతినగర్ కల్వకుంట, సంబంధించిన వార్డులో పాఠశాలలు ఉండడంతో ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు విద్యార్థులు పాఠశాలలకు వెళుతుంటారు. వారిని సైతం,కాకుండా దారి వెంట వెళ్తున్న ప్రతి ఒక్కరిని వీధి కుక్కలు పాదాచారులపై ఏగబడుతున్నాయి. ఉదయం వాకింగ్ కోసం వెళ్లే వారిని కూడా వీధి కుక్కలు వదలడం లేదు. అంతేకాకుండా కల్వకుంటకు సంబంధించిన, సమీర్, వారు పెంచుకుంటున్న నాలుగు మేకలను తెల్లవారుజామున వీధి కుక్కలు కరిచి చంపేశాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే వీధి కుక్కల సమస్యలను పరిష్కరించి తగు చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతామని బాధితులు పేర్కొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**చౌటకూర్ జులై 13 ( సిరి న్యూస్) :** చౌటకూర్ మండల్ చక్రాల గ్రామం చెందిన మన్నె వెంకటేశం తండ్రి చెన్నయ్య గత రెండు రోజులుగా కనబడలేదు. అతని వయసు 50 సంవత్సరాలు ఛాయా ఎరుపు రంగులో ఉంటాడు ఆచూకీ తెలిపిన వారికి పారితోషికం ఇవ్వబడును మాకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 7675 917 912, 8978 5499 52 967618 9694 ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును. ఇట్లు కుటుంబ సభ్యులు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.